దీప్ మేళా ప్రారంభం

హైదరాబాద్ : నగరంలోని హైటెక్స్‌లో దీప్ మేళా సందడి మొదలైంది. ఈ నెల 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు జరగనున్న ఈ ప్రదర్శనను ఎంఇఐఎల్ డైరెక్టర్ సుధారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిం చారు. అనంతరం మేళాలోని ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి దేశ నలుమూలల నుండి వచ్చిన వస్తువు లను ఆమె తిలకించారు. ఇది దీపిక్షా మహిళా క్లబ్ ఆధ్వర్యంలో ఈ మేళా కొనసాగుతోంది. ఈ మేళాద్వారా వచ్చిన ఆదాయాన్ని అనాథలకు సాయంగా ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధికి దరఖాస్తులు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ప్రస్తుత విద్యాసంవత్సరానికి అంబేద్కర్ ఓవర్‌సిస్ విద్యానిధి పథకం కోసం ఈ నెల శుక్రవారం నుంచి ఈ నెల 30వరకు దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అదనపు సంచాలకులు డి ఉమాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థినీ, విద్యార్థులు ఉపకార వేతనాల కోసం https\\ telanganaepass. gov.in ఈ-పాస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఈనెల 29,30 తేదిల్లో నిర్వహించే గ్రూప్-2 రాతపరీక్షలను వాయిదా వేసి రెండు నెలల తర్వాత జరపాలని డివైఎఫ్ఐ, ఎఐవైఎఫ్, పివైఎల్, ఎఐఎఫ్‌డివై రాష్ట్ర కమిటీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆయా సంఘాలు సమావేశాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్, ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వల్లీ ఉల్లా ఖాద్రీ, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి కెఎస్ ప్రదీప్, ఎఐఎఫ్‌డివై అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ, సుధాకర్ మాట్లాడుతూ ఈ నెల 29,30 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలను నిర్వహిస్తున్నట్టు టిఎస్‌పిఎస్‌సి ప్రకటించిందని చెప్పారు.

Before The Deputy Registrar Of Chits / Arbitrator At Kakinada
A.A.C.F.No. 22/2023

Between:
Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt Ltd, Kakinada Branch, Represented by its Foreman /Branch Manager, Mr.Pepakayala Veera Venkata Satyanarayana, S/o. Suribabu ***...Disputant***

AND

N.Sudha Ramya and Others ***...Oppoents***
Opp-4) Kalavakuntla Naga Venkata Murali Mohan, S/o. K.Ramalingeswara rao, Hindu, Aged 42 Years, R/o. Plat No.9, Flat No. 302, Aditya Lake View Towers, Ambirlake Road, Pragathi Nagar, Nizampeta, Hyderabad, Manager-Technical, Operations, EMP.ID.No. HYD004, Nektan Gaming Technologies Private Limited, First Floor, NBK Building, Plot No.712, Road No.36, Jubliee Hills, Hyderabad, 500033, Telangana State.

డిస్‌పూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ మొత్తం **రూ.7,09,386/-** రాబట్టు కొనుటకు మీపై దాఖలు చేసిన పై నెంబరు డిస్‌పూట్‌లో 4వ అపోనెంట్ అయిన మీకు పైన తెలిపిన ఆఫీసు వారు పోస్టు ద్వారా పంపిన నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైన తెలిపిన ఆఫీసు వారి ఆదేశాల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఇవ్వడం జరిగినది. కావున మీరు **ది.22-08-2023వ తేదీన ఉదయం గం॥11:00 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియచేయవలసి ఉన్నది.** లేనిచో మీకు పరోక్షముగా తీర్మానం చేయబడునని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

By Order Of Deputy Registrar Of Chits Kakinada

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 191/2022

మధ్య:
బలుసు కృష్ణ భగవాన్, తండ్రి: సుబ్బారావు (లేటు), హిందూ, డోర్ నంబరు: 3-153, చెల్లూరి గ్రామం, రాయవరం మండలం, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. **-వాది**

మరియు

బలుసు సరోజిని వగైరాలు **-ప్రతివాద్లు**

డి-2: బలుసు శ్రీహరి (జిపిఏ హోల్డర్), శ్రీమతి కొరిపిల్లి బులిరాణి, భర్త: విశ్వేశ్వరరావు, బ్లాక్-ఎ, ఎ-44-64, ఫ్లాట్ నంబరు 403, 4వ ఫ్లోర్, సౌభాగ్య రెసిడెన్సీ, వెంగళరావు నగర్, ఎస్.ఆర్.నగర్ పోస్టు, హైదరాబాద్ - 500038.
డి-6: బలుసు శేషుబాబు, తండ్రి: సుబ్బారావు, ఇంటి నంబరు: బి-185, ప్రకృతి నివాస్, అన్నారం, మెదక్ జిల్లా, తెలంగాణా - 502313.
డి-7: శ్రీమతి కొరిపల్లి బులిరాణి, భర్త: విశ్వేశ్వరరావు, బ్లాక్-ఎ, ఎ-33 మరియు 64, ఫ్లాట్ నంబరు 403, 4వ ఫ్లోర్, సౌభాగ్య రెసిడెన్సీ, వెంగళరావు నగర్, ఎస్.ఆర్.నగర్, పోస్టు, హైదరాబాద్ -500038.
డి-11: బోళ్ల వెంకటరమణ, తండ్రి: గంగరావు, డోర్ నంబరు 4-118, మునసబుగారి వీధి, తాటిపాక, రాజోలు, తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

పై నెంబరు దావాలో మీరు డి2, డి6, డి7, డి11 ప్రతివాదులు అయి యున్నారు. సదరు దావాలో మీకు కోర్టు నుండి, పోస్టు నుండి ఎన్నిసార్లు సమన్లు పంపించిననూ తీసుకోక కాలయాపన చేయుచున్నారు. కావున పై నెంబరు దావా **ది. 31-08-2023 సంవత్సరం తేదీన** వాయిదా అయివున్నది. కావున ఆరోజు **ఉదయం 10.30 నిమిషాలకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేటు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియపర్చుకొనవలెను. లేని ఎడల కోర్టు వారు మీ పరోక్షాన తీర్మానించబడును.

(బై కోర్టు ఆర్డర్)
డాక్టర్ సి.వి.ఎస్.శ్రీహరి
అనపర్తి అడ్వకేట్, రాజమహేంద్రవరం
10-8-23 తూర్పుగోదావరి జిల్లా

మరో రైతాంగ ఉద్యమానికి సిద్ధం కావాలి

- రాత పూర్వక హామీల అమలు కోసం దశలవారీగా ఆందోళనలు
- కార్పొరేట్ వ్యవసాయం కోసం మోడీ సర్కారు యత్నం
- ఎస్‌కెఎం రాష్ట్ర సదస్సులో వక్తలు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

వ్యవసాయాన్ని కాపాడుకుంటూనే, అన్నదాతల హక్కుల కోసం ఢిల్లీ రైతాంగ పోరాట తరహాలో మరో ఉద్యమానికి సిద్ధం కావాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) రాష్ట్ర సదస్సులో వక్తలు పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి సర్కారు రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను ఏడాదిన్నర గడిచినా అమలు చేయలేదని విమర్శించారు. అవిశ్రాంత పోరాటంతో మోడీ సర్కారు మెడలు వంచి మూడు నల్ల చట్టాలను రద్దు చేయించిందని గుర్తు చేశారు. ఆ సందర్భంగా ప్రధాని రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీల అమలు కోసం సుదీర్ఘ పోరాటం చేయాల్సిన అవసరముందని తెలిపారు. వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పరోక్షంగా మోడీ ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపిని గద్దెదించడం ద్వారానే రైతులకు, వ్యవసాయానికి రక్షణ ఉంటుందని అభిప్రాయపడ్డారు. రైతులకు మోడీ ఇచ్చిన హామీలేంటి? మద్దతు ధరలు, విద్యుత్ సవరణలు, రుణవిమోచన చట్టాలను, స్వామినాథన్ కమిటీ సిఫార్సుల అమలు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించాలని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎస్‌కెఎం తెలంగాణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించారు. దీనికి ఎస్‌కెఎం రాష్ట్ర కన్వీనర్లు టి. సాగర్, పశ్యపద్మ, వి ప్రభాకర్, మండల వెంకన్న, భిక్షపతి, జక్కుల వెంకటయ్య, కన్నెగంటి రవి, వసుకుల మట్టయ్య, నాగిరెడ్డి, ప్రమీల, పి రామకృష్ణ, గొనె కుమరస్వామి, తుకరామ్‌నాయక్, ఎన్ బాలమల్లేష్, వెంకట్రాములు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. అనంతరం పలువురు ఎస్‌కేఎం జాతీయ నాయకులు మాట్లాడారు.

జాతీయ స్థాయిలో మరో రైతాంగ ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరముందని సదస్సులో ఎస్‌కేఎం జాతీయ నాయకులు హన్నన్‌మొల్లా పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ర్యాలీలు, ధర్నాలు, రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అందుకనుగుణంగా రైతు ఉద్యమ కార్యచరణను రూపొందించాలని సూచించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి గొప్ప పేరుందన్నారు. ఆ స్ఫూర్తితో ముందుకు సాగాలని చెప్పారు. అదే స్ఫూర్తితో మూడు వ్యవసాయ సాగు చట్టాలను తిప్పికొట్టిందని గుర్తు చేశారు. సుదీర్ఘ పోరాట ఫలితంగానే మోడీ ఆ చట్టాలను వెనక్కి తీసుకుంటన్నారని తెలిపారు. ఆ సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. అందు కోసం మరో ఉద్యమాన్ని నిర్వహించాలన్నారు. రావుల వెంకయ్య మాట్లాడుతూ.. రైతులు ఐక్యం కాబోరు. వారు విప్లవవర్గం కాదనే అభిప్రాయాలను ఢిల్లీ రైతాంగ ఉద్యమం పటాపంచలు చేసిందని తెలిపారు. మోడీ పాలిట ఆ ఉద్యమం సింహస్వప్నమైందని చెప్పారు. అందుకే బేషరతుగా సాగు చట్టాలను రద్దు చేశారని గుర్తు చేశారు. రమిందర్ సింగ్ పాటియా మాట్లాడుతూ.. సోకాల్డ్ నేషనలిస్టులు రైతుల సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వచ్చాక ప్రజాపంపిణీ వ్యవస్థ నిర్వీర్యమైందని చెప్పారు. ఆహార భద్రతను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. రైతు వ్యతిరేక విధానాలపై ఢిల్లీలో మహాపడావ్ నిర్వహిస్తామన్నారు. వడ్డే శోభనాదీశ్వరరావు మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో బిజెపిని గద్దెదించితేనే రైతులకు రక్షణ ఉంటుందని చెప్పారు. అందుకు ఊరూరా ప్రచారం నిర్వహించాలని కోరారు. రావుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తన చర్యల ద్వారా రైతులను నట్టేట ముంచుతున్నదని తెలిపారు. విస్సా కిరణ్ మాట్లాడుతూ... రైతులను కేంద్రం దగా చేస్తున్నదని విమర్శించారు. మద్దతు ధరల గ్యారంటీ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కెఎం జాతీయ నేతలు చిట్టిపాటి వెంకటేశ్వరరావు, వేములపల్లి వెంకట్రామయ్య, గిరీష్‌కుమార్, గాదరిగోని రవి, ప్రసాద్, నారాయణరావు, భాగం హేమంతరావు, పోతినేని సుదర్శన్, కార్మిక నేతలు బాలరాజ్, సూర్యం, నాగిరెడ్డి తదితరులు మాట్లాడారు.

తీర్మానం

'2020-21లో జరిగిన చారిత్రాత్మక ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమాన్ని మళ్లీ ఉధృతం చేసి తక్కిన డిమాండ్లను కూడా సాధించుకోవాలి, మోడీ సర్కారు రైతులకు, కూలీలకు, ఆదివాసీలకు, శ్రామికవర్గాలకు చేస్తున్న దగాను బహిర్గతం చేయాలి. కార్పొరేట్లకు దేశాన్ని కట్టబెట్టే విధానాలపై రాష్ట్ర నలుమూల ప్రచారం నిర్వహించాలి'

ఉద్యమ కార్యచరణ ఇలా...

- ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకుందామనే నినాదంతో కార్యక్రమాలు
- నెలాఖరులోగా అన్ని జిల్లాల్లో జిల్లా సదస్సులు, కమిటీల ఏర్పాటు
- సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో అన్ని జిల్లాల్లో పాదయాత్రలు, వాహన యాత్రలు
- నవంబరు 26, 27,28 తేదీల్లో వేలాది మంది రైతులతో హైదరాబాద్‌లో మహాధర్నా

నిరుద్యోగుల జీవితాలతో కెసిఆర్ చెలగాటం

- కెసిఆర్‌పై దయాకర్ ఆగ్రహం

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

నిరుద్యోగుల జీవితాలతో సిఎం కెసిఆర్ చెలగాటమాడుతున్నారని పిసిసి అధికార ప్రతినిధి చలగాని దయాకర్ విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆరు లక్షల మంది గ్రూప్-2 అభ్యర్థుల ఆవేదనను ప్రభుత్వం వినాలని కోరారు. ఆగస్టు నెలలో నాలుగు పరీక్షలు ఉంటే, ఏ పరీక్ష రాయాలో నిరుద్యోగులకు ప్రభుత్వమే చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేసిన తప్పిదాలకు నిరుద్యోగులెందుకు బాధ అనుభవించాలని ప్రశ్నించారు. రెండు నెలల సమయం ప్రకటిస్తే ప్రభుత్వానికి వచ్చే నష్టమేందని నిలదీశారు.

Before The Deputy Registrar Of Chits / Arbitrator At Kakinada
A.A.C.F.No. 21/2023

Between:
Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt Ltd, Kakinada Branch, Represented by its Foreman /Branch Manager, Mr.Pepakayala Veera Venkata Satyanarayana, S/o. Suribabu ***...Disputant***

AND

N.Chinni and Others ***...Oppoents***
Opp-2) Kalavakuntla Naga Venkata Murali Mohan, S/o. K.Ramalingeswara rao, Hindu, Aged 42 Years, R/o. Plat No.9, Flat No. 302, Aditya Lake View Towers, Ambirlake Road, Pragathi Nagar, Nizampeta, Hyderabad, Manager-Technical, Operations, EMP.ID.No. HYD004, Nektan Gaming Technologies Private Limited, First Floor, NBK Building, Plot No.712, Road No.36, Jubliee Hills, Hyderabad, 500033, Telangana State.

డిస్‌పూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ మొత్తం **రూ.5,72,050/-** రాబట్టు కొనుటకు మీపై దాఖలు చేసిన పై నెంబరు డిస్‌పూట్‌లో 2వ అపోనెంట్ అయిన మీకు పైన తెలిపిన ఆఫీసు వారు పోస్టు ద్వారా పంపిన నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైన తెలిపిన ఆఫీసు వారి ఆదేశాల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఇవ్వడం జరిగినది. కావున మీరు **ది.22-08-2023వ తేదీన ఉదయం గం॥11:00 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియచేయవలసి ఉన్నది.** లేనిచో మీకు పరోక్షముగా తీర్మానం చేయబడునని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

By Order Of Deputy Registrar Of Chits Kakinada

Before The Deputy Registrar Of Chits / Arbitrator At Kakinada
A.A.C.F.No. 20/2023

Between:
Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt Ltd, Kakinada Branch, Represented by its Foreman /Branch Manager, Mr.Pepakayala Veera Venkata Satyanarayana, S/o. Suribabu ***...Disputant***

AND

N.Bobby and Others ***...Opponents***
Opp-3) Kalavakuntla Naga Venkata Murali Mohan, S/o. K.Ramalingeswara rao, Hindu, Aged 42 Years, R/o. Plat No.9, Flat No. 302, Aditya Lake View Towers, Ambirlake Road, Pragathi Nagar, Nizampeta, Hyderabad, Manager-Technical, Operations, EMP.ID.No. HYD004, Nektan Gaming Technologies Private Limited, First Floor, NBK Building, Plot No.712, Road No.36, Jubliee Hills, Hyderabad, 500033, Telangana State.

డిస్‌పూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ మొత్తం **రూ.5,79,689/-** రాబట్టు కొనుటకు మీపై దాఖలు చేసిన పై నెంబరు డిస్‌పూట్‌లో 3వ అపోనెంట్ అయిన మీకు పైన తెలిపిన ఆఫీసు వారు పోస్టు ద్వారా పంపిన నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైన తెలిపిన ఆఫీసు వారి ఆదేశాల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఇవ్వడం జరిగినది. కావున మీరు **ది.22-08-2023వ తేదీన ఉదయం గం॥11:00 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియచేయవలసి ఉన్నది.** లేనిచో మీకు పరోక్షముగా తీర్మానం చేయబడునని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

By Order Of Deputy Registrar Of Chits Kakinada

మత్స్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయండి

- జిల్లాకు రెండు చేప, రొయ్య పిల్లల ఉత్పత్తి కేంద్రాలను నిర్మించాలి
- సిఎం కెసిఆర్‌కు తమ్మినేని లేఖ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మత్స్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాకూ రెండు చొప్పున చేప/ రొయ్య పిల్లల ఉత్పత్తి కేంద్రాలను నిర్మించాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు శుక్రవారం ఆయన లేఖ రాశారు. మత్స్య పరిశ్రమ అభివృద్ధి కోసం 2017, జులై ఐదున జిఒ నెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని గుర్తు చేశారు. దాని ప్రకారం మెరిట్ ఆధారంగా 29 మంది ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్లు, 73 మంది ఫిషరీస్ అసిస్టెంట్లు, 75 మంది ఫిషర్‌మెన్స్, 15 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లు మొత్తం 193 మందిని కాంట్రాక్టు ఉద్యోగులుగా నియమించారని వివరించారు. మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమం, ఉచిత చేప/ రొయ్య పిల్లల పంపిణీ, సమీకృత మత్స్య అభివృద్ధి, బిఆర్ఎస్, పిఎంఎంఎస్‌వై లాంటి ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో సీఎం కృషి కీలకమని తెలిపారు. మత్స్య సంపదను పెంచి అనేక రాష్ట్రాలకు, దేశాలకు అందించడంలో ఆయన సేవలు మరవలేనివని పేర్కొన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలంటూ చాలాసార్లు సంబంధిత మంత్రి, కమిషనర్‌ను కలిసి విన్నవించారని గుర్తు చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో ఈనెల మూడు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలకు వారు పూనుకున్నారని తెలిపారు. మత్స్య శాఖలో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలనీ, ఈ శాఖలో పనిచేసే ఉద్యోగుల సంఖ్యను అవసరాలకనుగుణంగా మరింతగా పెంచాలని తమ్మినేని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి, జల వనరులు అభివృద్ధి అయిన నేపథ్యంలో ప్రతి జిల్లాలో నీటి ప్రాజెక్టుల పక్కన చేప/ రొయ్య పిల్లల ఉత్పత్తి కేంద్రాలను నిర్మించాలని కోరారు.

శంషాబాద్‌లో మహిళ దారుణ హత్య

- పెట్రోల్ పోసి తగులబెట్టిన దుండగులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

శంషాబాద్‌లో ఓ మహిళను దుండగులు దారుణంగా హత్య చేసి, ఆపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఆనవాళ్లు కూడా లేకుండా చేశారు. మృతదేహం గుర్తుపట్టలేనంతగా కాలిపోయింది. జన సంచారం ఉన్నచోట ఈ దారుణ హత్య జరగడం స్థానికంగా సంచలనం రేపింది. విషయం తెలుసుకున్న ఏసిపి రామచంద్రరావు, స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆర్.శ్రీనివాస్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఆర్‌జీఐ ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం వెలుగుజూసింది. ఏసిపి తెలిపిన వివరాల ప్రకారం..

అస్సాం రాష్ట్రం టీన్సుకే జిల్లా లేకపని గ్రామానికి చెందిన సూరజ్‌రావు శంషాబాద్‌లోని డిటిసిపిలో లేబర్‌గా పనిచేస్తున్నాడు. శ్రీనివాస ఎన్‌క్లేవ్ ఎస్వీ నిలయంలో ఒక గదిలో నివాసం ఉంటున్నాడు. గురువారం అర్ధరాత్రి డీటీసీపీలో పని ముగించుకొని తన నివాసానికెళ్లాడు. ఈ క్రమంలో సమీపంలో ఏదో తగలబడుతున్నట్టుగా గమనించాడు. వెంటనే తన సహచరులు జీవన్ తాపా, లలిత్ ప్రధాన్‌కు ఫోన్ చేసి విషయం చెప్పాడు. వారితో కలిసి ఘటనాస్థలానికెళ్లారు. అక్కడ ఎవరినో చంపేసి తగలబెట్టినట్టు గుర్తించి వెంటనే 100 నెంబర్‌కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. సుమారు 35- 40 ఏండ్ల వయసున్న గుర్తు తెలియని మహిళను హత్య చేసి పెట్రోల్ పోసి నిప్పంటించినట్టు గుర్తించారు. గుర్తుపట్టరానంతగా కాలిపోయింది. మృతురాలి కాళ్లకు మెట్టెలు, ఇతర ఆధారాలతో వివాహితగా తేల్చారు. పోలీసులు క్లూస్ టీంతో ఘటనా స్థలాన్ని తనిఖీ చేసి ఆధారాలు సేకరించారు. సిసి టీవీ ఫుటేజ్‌లను పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను పట్టుకోవడం కోసం గాలింపు చేపట్టారు.

మహిళల రక్షణకు పకడ్బందీగా చట్టాలు

మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా ఉన్న చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేస్తున్నదని, మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో గల ప్రజావాణి హాల్‌లో శుక్రవారం 'మహిళా సాధికారత, గృహహింస, ఉపాధి, ఆరోగ్యం'పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని చెప్పారు. మహిళల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసిందని, 181, 100, శిశు సంరక్షణ (చైల్డ్ వెల్ఫేర్)కు 1098, సైబర్ క్రైంకు సంబంధించి 1930కు ఫోన్ చేస్తే వెంటనే స్పందించేలా చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. ప్రత్యేకంగా పోక్సో చట్టాన్ని అమలు చేయడంతోపాటు పోష్ యాక్టు కింద అన్ని శాఖల్లో (డిపార్టుమెంట్) వీటిని అమలు చేయాలని సూచించారు. విద్యార్థినులకు ప్రత్యేకంగా కాలేజీలు, హాస్టళ్లను ఏర్పాటు చేసి ఇంటిని మరిచేలా అన్ని సౌకర్యాలూ కల్పిస్తున్నట్టు చెప్పారు.

ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందజేయడంతోపాటు విదేశాల్లో చదువుకునేందుకు సాయం చేస్తున్నట్టు చెప్పారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కింద విదేశాల్లో చదువుకునేందుకు విద్యార్థులకు రూ.20 లక్షలు అందిస్తున్నట్టు తెలిప్పారు. కెసిఆర్ న్యూట్రిషియన్ కిట్, కెసిఆర్ కిట్, ఆడపిల్ల పుడితే రూ.13 వేలు, అబ్బాయి పుడితే రూ.12 వేలు అందజేస్తూ వారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో ఇంటి వద్దకు చేర్చుతున్నట్టు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా మహిళలకు ఎప్పటికప్పుడూ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళల సంక్షేమానికి తోడ్పాటు నందిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులు తమ శాఖల ఆధ్వర్యంలో మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన, సంక్షేమానికి తీసుకున్న వివరాలను వివరించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి కృష్ణారెడ్డి, డిసిపి ఉషారాణి, కమిషన్ జాయింట్ డైరెక్టర్ శారద, సభ్యులు ఈశ్వరీబాయి, పడాల పద్మ, సూదం లక్ష్మీ, రేవతి పాల్గొన్నారు.

పారిశ్రామిక రంగానికి కేంద్ర బిందువు హైదరాబాద్

- రాష్ట్రంలో అద్భుతమైన ఎకో సిస్టమ్ : కెటిఆర్
- ఆర్‌జిఐ ఏరోసిటీలో అమర రాజా ఇ పాజిటివ్ ఎనర్జీ ల్యాబ్స్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పారిశ్రామిక ప్రగతికి హైదరాబాద్ నగరం కేంద్ర బిందువుగా రూపుదిద్దుకుంటోందని ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ అన్నారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలోని ఏరోసిటీలో అమరరాజా బ్యాటరీ కంపెనీకి చెందిన ఈ పాజిటివ్ ఎనర్జీ ల్యాబ్స్ పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయాన్ని సాంకేతికతతో అనుసంధానం చేయడానికి చేపట్టిన ఎడి ఇఎక్స్ (అగ్రికల్చర్ డాటా ఎక్స్ఛేంజ్), ఎడిఎంఎఫ్ (అగ్రికల్చర్ డాటా మేనేజ్‌మెంట్ ఫ్రేమ్ వర్క్) కార్యక్రమాలను హైదరాబాద్ శంషాబాద్‌లోని నోవాటెల్‌లో ప్రారంభించారు. అలాగే, సెలెక్ట్ మొబైల్స్ ఈ వేస్ట్ మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్ కేంద్రంగా పారిశ్రామిక అభివృద్ధి శరవేగంగా జరుగుతోందన్నారు. 1985లో అమర రాజా బ్యాటరీ ఉత్పత్తులను ప్రారంభించి 37 ఏళ్లలో ఎలాంటి దుష్ఫలితాలు లేకుండా చక్కని బ్యాటరీలను అందించిందని చెప్పారు. సంస్థ వ్యవస్థాపకులు గల్లా జయదేవ్ నిబద్ధత, అంకిత భావం వల్లే ఇది సాధ్యమైందన్నారు. అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. విస్తరణలో భాగంగా రాష్ట్రంలోని దివిటిపల్లి జహీరాబాద్, రంగారెడ్డి జిల్లా సీతారాంపూర్‌లోనూ అమర రాజా బ్యాటరీ కంపెనీ ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు కోసం అద్భుతమైన ఎకో సిస్టమ్ ఉందని చెప్పారు.

వ్యవసాయ రంగంలో అద్భుత ప్రగతి

వ్యవసాయ రంగంలో అద్భుత ప్రగతిని సాధించామని మంత్రి కెటిఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం దేశంలోని నెంబర్ వన్ స్థానంలో ఉందదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వ్యవసాయంలో గ్రామీణ తెలంగాణ ప్రాంతం అద్భుతాలు సాధించిందన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో వ్యవసాయ ప్రాధాన్యత పెంచడం ద్వారా వలసలు తగ్గాయని తెలిపారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలకు రంగారెడ్డి-పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందిస్తామన్నారు. గ్రీన్ రెవల్యూషన్, వైట్ రెవల్యూషన్, పింక్ రెవల్యూషన్, ఎల్లో రెవల్యూషన్ విధానాలతో తెలంగాణ ప్రభుత్వం అద్భుత ప్రగతి సాధించిందని తెలిపారు. వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతిని ఎడిఎక్స్, ఎడిఎంఎఫ్ నైపుణ్యం ద్వారా సులభంగా రైతులకు- ప్రభుత్వానికి తెలిసే విధంగా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు.

సెలెక్ట్ మొబైల్స్ ఈ వేస్ట్ మిషన్ ప్రారంభం

దేశంలో పెరిగిపోతున్న ఎలక్ట్రానిక్ వృథా పరికరాలను సేకరించి రీసైక్లింగ్ చేయడానికి సెలెక్ట్ మొబైల్స్ ఈ వేస్ట్ మిషన్ కార్యక్రమం ప్రారంభించడం అభినందనీయమని మంత్రి అన్నారు. దేశంలో ఈ వేస్ట్ 2020 నాటికి 10.45 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంటుందని అంచనా నమోదైంది. గతేడాది 18.3 లక్షలు, 2025 నాటికి 25.4 లక్షలకు చేరుకుంటుందని అంచనా వేశారు. సమస్య తీవ్రత ప్రధానంగా ముంబయి, హైదరాబాద్, బెంగళూరు, ఢిల్లీ ప్రధాన మురికివాడల్లో 95 శాతం పేరుకుపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, అమర రాజా చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గల్లా జయదేవ్, ఎఆర్‌బిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విక్రమాదిత్య, ఇండియన్ కౌన్సిల్ జనరల్ ఇన్ ఇండియా హిల్లరి మీ గ్రీచీ, నీతి అయోగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కనెక్టివిటీ అండ్ ఎలక్ట్రిక్ మొబిలిటీ సలహాదారు సుదేంద్ సిన్, హా బ్లూమ్ బెర్గ్ ఎన్ ఇఎఫ్ కోమల్, ఐఐటి ముంబై సాగర మిత్ర, అథర్ ఎనర్జీ వ్యవస్థాపకులు స్వప్నిల్ జైన్, తెలంగాణ ప్రభుత్వ ఎలక్ట్రానిక్ డైరెక్టర్ సుజై, లాగ్9 వ్యవస్థాపకులు అక్షయ సింగర్, నెక్స్ట్ బ్యాటరీ సిఇఒ వాని దంతం, ఎఆర్‌సిఐ డైరెక్టర్ తాతా నర్సింగ్‌రావు, గోడి ఎనర్జీ సిటిఒ హరిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

'ఇ ప్లస్ ఎనర్జీ ల్యాబ్స్ అడ్వాన్సుడ్ బ్యాటరీ టెక్నాలజీస్' పై ఎవాల్వ్ సదస్సునూ నిర్వహించారు. ఎలక్ట్రిక్ మొబిలిటీ పునరుత్పాదక ఇంధనా అనుసంధానం ఇంకా మరిన్నింటిలో పురోగతిని సాధించడానికి ఈ పాజిటివ్ ఎనర్జీ ల్యాబ్స్ తన లక్ష్యంగా పెట్టుకుంది. 500 కోట్ల పెట్టుబడితో గిగా కారిడార్ స్థాపించే అమర రాజా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుంది. అయాన్ సెల్, బ్యాటరీ ప్యాక్‌ల తయారీకి దివిటిపల్లిలోని గిగా ఫ్యాక్టరీని అనుసంధానం చేస్తుంది' అని నిర్వాహకులు తెలిపారు.

PRAJAY
Prajay Engineers Syndicate Ltd.
CIN:L45200TG1994PLC017384
Regd. Office: 1-10-63 & 64, 5th Floor, Prajay Coroporate House, Chikoti Gardens, Begumpet, Hyderabad, Telangana 500016, India, Phone : 04066285566, Email : pesl.cs@prajayengineers.com, investorrelations@prajayengineers.com
website: www.prajayengineers.com

STATEMENT OF STANDALONE AND CONSOLIDATED UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED 30-06-2023

(Rs. in Lakhs)

S. No.	Particulars	Standalone			Consolidated		
		For the Quarter ended 30.06.2023 Un-Audited	Preceeding 3 months ended 31.03.2023 Audited	Corresponding 3 months ended 30.06.2022 Un-Audited	For the Quarter ended 30.06.2023 Un-Audited	Preceeding 3 months ended 31.03.2023 Audited	Corresponding 3 months ended 30.06.2022 Un-Audited
1.	Total Income from Operations	834.53	2,850.38	619.75	842.41	2,851.95	619.75
2.	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and / or Extraordinary items)	(150.41)	85.77	(143.45)	(174.31)	48.05	(253.98)
3.	Net Proft / (Loss) for the period before tax (after Exceptional and / or Extraordinary items)	(150.41)	85.77	(143.45)	(174.31)	48.05	(253.98)
4.	Net Profit / (Loss) for the period after Tax (after Exceptional and / or Extraordinary items)	(201.65)	79.29	(148.20)	(225.77)	(41.31)	(258.99)
5.	Total Comprehensive income for the period [Comprising profit / (loss) for the period (after tax) and other Comprehensive income after tax)]	(201.50)	78.58	(148.33)	(225.62)	40.60	(259.12)
6.	Paid up equity Share Capital (face value of Rs. 10/- each, fully paid)	6993.58	6993.58	6993.58	6993.58	6993.58	6993.58
7.	Earnings Per Share (of Rs. 10/- each) In Rs. (Not Annualised)						
	1. Basic (Rs.)	(0.29)	0.12	(0.21)	(0.33)	0.06	(0.38)
	2. Diluted (Rs.)	(0.29)	0.12	(0.21)	(0.33)	0.06	(0.38)

Notes: The above is an extract of the detailed format of Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the said Results is available on the Stock Exchanges websites at www.bseindia.com, www.nseindia.com, and also on the Company's website www.prajayengineers.com. The above financials have been reviewed and recommended by the Audit Committee and have been approved and taken on record by the Board of Directors at its meeting held on 11-08-2023 The Limited Review as required under Regulation 33 of the SEBI (Listing Obligation and Disclosure Requirements) Regulations, 2015 has been completed by the Statutory Auditors of the Company.

For **Prajay Engineers Syndicate Limited**

Sd/-
D. Vijaysen Reddy
(Chairman and Managing Director)
DIN:00291185

Place: Hyderabad
Date: 11 08.2023

విలీనం ఓకే... సమస్యల సంగతేంటి?

- వాటి పరిష్కారానికి సిఫార్సులు చేయండి
- టిఎస్‌ఆర్‌టిసి విలీన కమిటీకి ఎస్‌డబ్ల్యుఎఫ్ వినతి
- ఆంధ్రప్రదేశ్‌లో అధ్యయనం చేసివచ్చిన బృందం

ప్రజాశక్తి -హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిఎస్‌ఆర్‌టిసి)ని ప్రభుత్వంలో విలీనం చేసే క్రమంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి అనుగుణంగా సిఫార్సులు చేయాలని టిఎస్‌ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యుఎఫ్) విలీన కమిటీ చైర్మెన్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావుకు విన్నవించింది. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో శుక్రవారం ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వీఎస్ రావు మాట్లాడారు. టిఎస్‌ఆర్‌టిసి విలీన ప్రక్రియపై తమ సంఘం ప్రతినిధి బృందం ఇటీవలే ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించి విలీనం తర్వాత అక్కడి కార్మికుల స్థితిగతులు, ఇబ్బందులు, పరిష్కారమార్గాలపై అధ్యయనం చేసి వచ్చిందని తెలిపారు. ఫెడరేషన్ విలీన అధ్యయక బృందానికి ఫెడరేషన్ అధ్యక్షులు వీరాంజనేయులు కన్వీనర్‌గా వ్యవహరించారు. ఉప ప్రధాన కార్యదర్శి జీ లింగమూర్తి, ప్రచార కార్యదర్శి పి రవీందర్‌రెడ్డి, కోశాధికారి గంగాధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె సత్తిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు బి సుధాకర్, పి చంద్రప్రకాష్ సభ్యులుగా ఉన్నారు. ఈ బృందం అనేక అంశాలపై అధ్యయనం చేసి ఇచ్చిన సిఫార్సుల నివేదికను టిఎస్‌ఆర్‌టిసి విలీన కమిటీ చైర్మెన్‌తో పాటు, రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, టిఎస్‌ఆర్‌టిసి చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్, మేనేజింగ్ డైరెక్టర్ విసి సజ్జనార్‌కు అందచేసినట్టు తెలిపారు. టిఎస్‌ఆర్‌టిసిలో ప్రస్తుతం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, రావల్సిన ఆర్థిక ప్రయోజనాలు, అమలవుతున్న విధివిధానాలపై సమగ్రమైన సూచనలతో నివేదికను ఇచ్చారు. విలీన ప్రక్రియ పూర్తయ్యాక ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కారాలనూ తమ సిఫార్సుల్లో సూచించారు. మొత్తం 37 అంశాల్లో, ఉపాంశాలనూ ప్రస్తావిస్తూ సమగ్రమైన నివేదికను రూపొందించి ఇచ్చినట్టు వివరించారు.

అధ్యయన బృందం సిఫార్సుల్లో కొన్ని...

కార్మికులు దీర్ఘకాలం నుంచి డిమాండ్ చేస్తున్న ఆర్‌పిఎస్ బకాయిలు, 2017 ఏప్రిల్ 1 నుంచి రావల్సిన 31 శాతం డిఎ పాయింట్ల విలీనంతో కూడిన వేతన ఒప్పందం, 2021 ఏప్రిల్ 1 నుంచి రావల్సిన మరో వేతన ఒప్పందం, 2023 జనవరి, జులై మాసాల డిఎలు ప్రకటించి, వాటితో పాటే ఏడు డిఎల బకాయిలు రూ.700 కోట్లను చెల్లించాలని కోరారు. టిఎసఆర్‌టిసి కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ (సిసిఎస్)కి యాజమాన్యం ఇవ్వాల్సిన రూ.1.070 కోట్లు చెల్లించాలని, పిఎఫ్ ట్రస్ట్‌కు ఇవ్వాల్సిన రూ.1,270 కోట్లు తక్షణం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హయ్యర్ పెన్షన్ స్కీం ఆప్షన్‌లో దరఖాస్తు చేసుకున్న వారి ఖాతాల్లోని సొమ్మును వెంటనే పిఎఫ్ కమిషనర్ ఖాతాకు జమచేయాలని విజ్ఞప్తి చేశారు. సర్వీసులో ఉండి చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే ఎంప్లాయీస్ డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ స్కీం (ఇడిఎల్ఐఎస్) కనీస మొత్తాన్ని రూ. ఏడు లక్షలకు పెంచి, తక్షణం అమల్లోకి తేవాలని కోరారు. స్టాఫ్ రిటైర్‌మెంట్ బెనిఫిట్ స్కీం (ఎస్‌ఆర్‌బిఎస్) ద్వారా ఒక్కో కార్మికుడు ప్రతినెలా రూ.250 జమ చేస్తున్నారని, ఈ సొమ్ము రూ.540 కోట్లను యాజమాన్యం స్వంతానికి వాడేసుకుందని, దాన్ని ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

విలేకర్లతో మాట్లాడుతున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు

సర్వీసులో ఉండి చనిపోయిన కార్మికుల కుటుంబాల కోసం నిర్వహిస్తున్న స్టాఫ్ బెన్వలెంట్ అండ్ థ్రిఫ్ట్ ఫండ్ (ఎస్‌బిటి) సొమ్ము రూ.140 కోట్లనూ యాజమాన్యం స్వంతానికి వాడేసుకుందని తెలిపారు. ఈ స్కీం కోసం కార్మికులు ప్రతినెలా తమ వేతనాల నుంచి రూ.100 జమ చేస్తున్నారని గుర్తుచేశారు. విలీన కమిటీలో ఆర్‌టిసిలో పనిచేస్తున్న రిజిస్టర్డ్ ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులకూ ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు. బస్సుల సంఖ్య పెంచాలని, ఎలక్ట్రిక్ బస్సుల్ని ఆర్‌టిసినే కొనుగోలు చేసి నడపాలని, కార్మికులకు అమలవుతున్న బత్తాలు, అలవెన్సులు ఇతర సదుపాయాలన్నింటినీ కొనసాగించాలని కోరారు. 2014 నుంచి అమలుకు నోచుకోని లీవ్‌ఎన్ క్యాష్‌మెంట్‌ను పునరుద్ధరించాలని, విలీనం కంటే ముందు రిటైర్ అయిన ఆర్‌టిసి కార్మికులకు రావల్సిన టెర్మినల్ బెనిఫిట్స్‌ను వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్‌టిసి కార్మికులు, రిటైర్డ్ కార్మికులు, కుటుంబసభ్యులకు అమలవుతున్న అపరిమిత వైద్య సదుపాయాలను కొనసాగించాలని, కార్పొరేట్ వైద్యం పరిమితిని రూ.పది లక్షలకు పెంచాలని సిఫార్సు చేశారు. ప్రస్తుతం ఆర్‌టిసి ఉద్యోగులకు ఏటా ఇస్తున్న మూడు పాస్‌ల జారీని కొనసాగించాలని, పనిభారాలు తగ్గించాలని, డిపో స్పేర్ విధానాన్ని ఎత్తేయాలని, ప్రమాద సమయంలో డ్రైవర్లకు ప్రభుత్వమే బెయిల్ ఇవ్వాలని, టిక్కెట్ తీసుకొనే బాధ్యత ప్రయాణీకులదేనని, కండక్టర్లపై అనవసర వేధింపులు నిలుపుదల చేయాలని కోరారు. బ్రెడ్ విన్నర్ స్కీం ద్వారా ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న కుటుంబాలలోని వారికి రాష్ట్ర ప్రభుత్వం తరహాలో సూపర్ న్యూమరీ పోస్టు సృష్టించి, రెగ్యులర్ ప్రాతిపదికన నియామకాలు చేయాలని కోరారు. ఈ స్కీం ద్వారా నియమితులైన 168 సెక్యూరిటీ గార్డుల సర్వీసును రెగ్యులర్ చేయలని కోరారు. సంస్థలో అక్కౌంట్స్ విభాగాన్ని కేంద్రీకరిస్తూ విడుదల చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలనీ, విలీన ప్రక్రియ సమయంలో భవిష్యత్‌లో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘాలతో సంప్రదింపులు జరపాలని విజ్ఞప్తి చేశారు.

నెలరోజుల్లో కార్మికులకు సర్కారీ జీతాలు

- ఆర్‌టిసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

ప్రజాశక్తి -హైదరాబాద్‌బ్యూరో

ఆర్‌టిసి కార్మికులకు మరో నెలరోజుల్లో ప్రభుత్వ ట్రెజరీ నుంచి వేతనాలు అందుతాయని టిఎస్‌ఆర్‌టిసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. పాత్రికేయులతో ఆయన శుక్రవారం మాట్లాడారు. సాధ్యమైతే ఈ నెల జీతాలనే ట్రెజరీ ద్వారా ఇప్పించేందుకు ప్రయత్నిస్తున్నామని, సాంకేతిక సమస్యలు ఏవైనా ఎదురైతే కచ్చితంగా వచ్చే నెల నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. విలీన ప్రక్రియపై ఆర్‌టిసి ఉన్నతాధికారులూ అధ్యయనం చేస్తున్నారని, అవన్నీ ఓ కొలిక్కి వచ్చాక విధివిధానాలు ఖరారు అవుతాయని వివరించారు. ఆర్‌టిసి కార్మికులకు ప్రస్తుతం అదనపు అలవెన్సులు ఇవ్వట్లేదని, దానిపై వారిలో కొంత అసంతృప్తి ఉందని అన్నారు. విలీన ప్రక్రియ పూర్తయితే గతంలో కంటే మరింత మెరుగైన జీతాలు, అలవెన్సులు వస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిఎస్‌ఆర్‌టిసి) యథాతథంగానే ఉంటుందని, ఉద్యోగులు మాత్రమే ప్రభుత్వంలో విలీనం అవుతున్నారని వివరణ ఇచ్చారు. వారి జీతాలను ప్రభుత్వం చెల్లిస్తే, సంస్థకు రోజువారీగా వచ్చే ఆదాయంతో అప్పులు తీరుస్తామని స్పష్టం చేశారు. ఆర్‌టిసి ఉద్యోగుల కష్టం ఇప్పటిలాగే ఉంటుందని, దానిలో ఎలాంటి తేడా ఉండబోదన్నారు. సంస్థ ఆస్తుల్ని అభివృద్ధి, విస్తరణకే వినియోగిస్తామని చెప్పారు. కొత్త బస్సుల్ని కొనాలనే ప్రణాళికలు ఏవీ ప్రస్తుతం లేవని తేల్చి చెప్పారు. కొత్త డిపోలు, బస్టేషన్లు కూడా ఉండబోవన్నారు. బ్రెడ్ విన్నర్ స్కీం కొనసాగుతుందని, ఇప్పటికి 170 మందికి ఈ స్కీం క్రింద ఉద్యోగాలు ఇచ్చామని, మరో 500 మంది పెండింగ్‌లో ఉన్నారని అన్నారు. త్వరలోనే ఉద్యోగుల విలీన ప్రక్రియ పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

గజ్వేలులో కాంగ్రెస్ ఖాళీ

- మంత్రి హరీశ్‌రావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రెండుసార్లు గజ్వేల్ నుంచి పోటీ చేసి వందేళ్లకు సరిపడే అభివృద్ధి చేసిన సిఎం కెసిఆర్‌ను మూడోసారి లక్ష మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత కార్యకర్తలపై ఉందని మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో బిసి బంధు చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. అనంతరం సుమారు 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ నుంచి బిఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ... గజ్వేల్‌లో కాంగ్రెస్ ఖాళీ అయిందని, బిజెపి జాడే లేకుండా పోతుందని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో బిఆర్‌ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మౌలిక వసతులు సమకూర్చడంలో అన్ని వర్గాల వారికీ సమన్యాయం చేస్తుందన్నారు. గతుకుల గజ్వేల్‌ను బతుకుల గజ్వేల్‌గా కెసిఆర్ మార్చారని చెప్పారు. త్వరలో మరో వంద పడకల ప్రభుత్వాస్పత్రిని ప్రారంభించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి చైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, ఎమ్మెల్సీ యాదరెడ్డి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పటేల్, ఎఫ్‌డిసి చైర్మెన్ ప్రతాపరెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బండి వ్యాఖ్యలపై లోక్‌సభ స్పీకర్ ఏం చేస్తారు?

- మంత్రి కెటిఆర్ ట్వీట్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సిఎం కెసిఆర్‌ను ఉద్దేశించి పార్లమెంట్‌లో బిజెపి ఎంపి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కెటిఆర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. 'ఇప్పుడు స్పీకర్ ఏం చేస్తారు?' అంటూ ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఉదయం ట్వీట్ చేశారు. 'ప్రధాని ఇంటి పేరును అవమానకరంగా పిలిచినందుకు కాంగ్రెస్ ఎంపి సభ్యత్వాన్ని రద్దు చేశారు. ఇప్పుడు తెలంగాణకు చెందిన బిజెపి ఎంపి లోక్‌సభలో గురువారం సిఎం కెసిఆర్‌ను అత్యంత నీచమైన భాషలో దూషించారు. ఇప్పుడు లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ఏం చేస్తారు?' అని కెటిఆర్ ట్విట్టర్ ద్వారా ప్రశ్నించారు.

వసంత్ విల్లాలో చెడ్డి గ్యాంగ్ హల్‌చల్

- 40 తులాల బంగారు ఆభరణాలు చోరీ

ప్రజాశక్తి-హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా మియాపూర్‌లోని వసంత్ సిటీ విలాస్‌లో చెడ్డి గ్యాంగ్ హల్‌చల్ సృష్టించింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాదాపూర్ హైటెక్స్ రైల్వే ట్రాక్ సమీపంలో గల వసంత్ విల్లాస్‌లో చెడ్డి గ్యాంగ్ చొరబడింది. ఆ ఇండ్లలో సుమారు 40 తులాల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లింది. రెండ్రోజుల కిందట జరిగిన ఈ ఘటన జరగ్గా ఆలస్యంగా వెలుగులోకొచ్చింది. రామచంద్రపురం పోలీస్ స్టేషన్ పరిధిలోనూ చెడ్డి గ్యాంగ్ చోరీకి పాల్పడినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. సిసి కెమెరాలను పరిశీలించిన పోలీసులు నిందితులను పట్టుకోవడంలో నిమగ్నమయ్యారు. మాదాపూర్ ఎస్‌ఒటి, సిపిఎస్, క్రైమ్ బృందాలు చెడ్డి గ్యాంగ్ కోసం గాలిస్తున్నాయి. మియాపూర్, రామచంద్రపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాపుపై దాడి చేసిన వ్యక్తిపై అట్రాసిటీ కేసు పెట్టాలి

- దళిత కుటుంబానికి రక్షణ కల్పించాలి : సంకె రవి
- బాధితుడు, దళిత సంఘాలతో కలిసి పోలీస్‌స్టేషన్ ముందు ధర్నా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం షెట్‌పల్లి గ్రామంలో దళిత రైతు దుర్గం బాపుపై దాడి చేసిన సూరం రాంరెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. రాంరెడ్డిపై చర్య తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ, పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంకె రవి మాట్లాడుతూ.. నిందితులపై చర్యలు తీసుకోకపోవడంతో నియోజకవర్గంలో గతంలో ఇలాంటి ఘటనలు అనేకం జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. మందమర్రి మండలం మామిడిగట్టు, జైపూర్ మండలం గంగిపల్లిలో దళితులపై దాడి జరిగిందన్నారు.

సిర్సా గ్రామంలో ప్రేమ పేరుతో పెళ్లి చేసుకొని వెన్నెల అనే దళిత అమ్మాయి మరణానికి పెత్తందారులు కారణమయ్యారని తెలిపారు. లింగన్నపేటలో దళిత బాలికను చంపేశారని చెప్పారు. తాజాగా దళిత రైతును కట్టేసి కొట్టారని, ఇన్ని దుర్మార్గాలు జరుగుతుంటే జిల్లా అధికార యంత్రాంగం ఏం చేస్తోందని ప్రశ్నించారు. దుర్గం బాపుపై దాడి చేసి, కొట్టి అవమానపరిచిన సూరం రామిరెడ్డిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు తిగిరి పునరావృతం కాకుండా మండలాల్లో, గ్రామాల్లో ప్రతినెలా సమావేశాలు నిర్వహిం చాలని కోరారు. బాధిత రైతు బాపుకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. అంతకు ముందు బాపు ఇంటికెళ్లి పరామర్శించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం చెన్నూర్ పట్టణ కార్యదర్శి ఎండి అవేజ్, కావేరి, మండల కార్యదర్శి రవి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి డూర్కే మోహన్, నాయకులు గడ్డం పోసక్క, ఉమారాణి, దాసరి సంధ్య, మారయ్య, నగేష్, బండారి రాజేశ్వరి, సుందిల్ల రాజేశ్వరి, రుక్సానా, మధు, రమ్య, ఆర్‌ఎం.ఖాన్, బండారి శ్రీనివాస్, రేణుక, ప్రసన్న, రజిత, సౌందర్య, మంజుల, రమేష్, శంకర్, మధుకర్, జక్కయ్య, రాజన్న, పద్మ, లక్ష్మి, రాజేశ్వరి పాల్గొన్నారు.

అగ్రకుల అహంకారంతోనే దళితుడిపై దాడి

- నిందితుడిని కఠినంగా శిక్షించాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

అగ్రకుల అహంకారంతో దళితుడిని కట్టేసి కొట్టిన రాంరెడ్డిని కఠినంగా శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్‌వెస్లీ, టి స్కైలాబ్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం సెట్‌పెల్లి గ్రామానికి చెందిన దళిత రైతు దుర్గం బాపు పశువులు సూరం రామిరెడ్డి పొలంలో పడ్డాయనే కారణంతో బాపును నానా బూతులు తిడుతూ ఇంట్లో నుంచి ఇడ్చుకుంటూ.. కొట్టుకుంటూ తీసుకొచ్చి చెట్టుకు కట్టేసికొట్టిన చర్య అత్యంత దుర్మార్గమైందని తెలిపారు. తక్షణమే రాంరెడ్డిపై ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు చేసి, అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు

కనకరాజు మృతికి కారణమైన నారాయణ కాలేజీపై చర్యలు తీసుకోవాలి

- డివైఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జావీద్ డిమాండ్

ప్రజాశక్తి - హైదరాబాద్

ఇంటర్ విద్యార్థి కనకరాజు మరణానికి కారణమైన నారాయణ కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జావీద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ మాదాపూర్ నారాయణ కాలేజ్ ప్రణవి క్యాంపస్‌లో కనకరాజు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నారని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మరణానికి కారకులైన ప్రిన్సిపల్, ఏజీఎం, కాలేజీ యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే నారాయణ విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయన్నారు. విద్యార్థులను వేధింపులకు గురిచేస్తూ వారి ఆత్మహత్యలకు నారాయణ విద్యాసంస్థ కారణమవుతున్నదని విమర్శించారు. ఇంటర్ బోర్డు నిబంధన ప్రకారం ప్రతి కళాశాలలో మానసిక నిపుణులకు సంబంధించి పర్యవేక్షణ చేయాలని ఉన్నా కార్పొరేట్ కాలేజీలు అవి పాటించడం లేదని తెలిపారు. అందుకే నారాయణ, శ్రీచైతన్య ఇతర కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యార్థుల ఫీజుల ధనదహమే తప్ప విద్యార్థుల భద్రతను పట్టించుకోవడం లేదని తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, ఇంటర్ బోర్డు అధికారులు తక్షణమే స్పందించి కార్పొరేట్ విద్యా సంస్థలను నిషేధించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని కోరారు.

ఈ-వ్యర్థాల నిర్వహణ పెద్ద సవాల్

- సెలెక్ట్ మొబైల్స్ 'మిషన్ ఇ-వేస్ట్'లో మంత్రి కెటిఆర్

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

వ్యర్థాల నిర్వహణ పెద్ద సవాల్‌గా మారిందని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కె తారక రామారావు అన్నారు. ముఖ్యంగా ప్రతీ ఇంటిలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల వినియోగం విరివిగా పెరిగిపోయిందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో మల్టీ బ్రాండ్ మొబైల్స్ బ్రాండ్ రిటైల్ చెయిన్ సెలెక్ట్ మొబైల్స్ కొత్తగా చేపట్టిన ఎలక్ట్రానిక్ వేస్ట్ నిర్వహణ, రీసైక్లింగ్‌లో 'మిషన్ ఈ-వేస్ట్' వినూత్న కార్యక్రమాన్ని సెలెక్ట్ సిఎండి వై గురుతో కలిసి మంత్రి కెటిఆర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వీటి వ్యర్థాల వల్ల వచ్చే సమస్యలు చాలా ఆందోళకరంగా ఉన్నాయన్నారు. కాగా.. వీటిని ఓ క్రమపద్ధతిలో సేకరించడానికి సెలెక్ట్ మొబైల్స్ నిర్వాహకులు చేస్తున్న ప్రయత్నం ప్రశంసనీయమన్నారు. వ్యర్థాల నిర్వహణపైనే మానవ మనగడ ఆధారపడి ఉందన్నారు. ఏడాదికి దేశంలో 20 లక్షల ఈ-వేస్ట్ ఉత్పత్తి అవుతోందని.. ఇందులో అతి తక్కువ మాత్రమే రీసైక్లింగ్‌కు వస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ-వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వహణకు బడా వ్యాపార సంస్థలు, రైల్వే, బస్ స్టేషన్లు తదితర కేంద్రాల వద్ద ఇలాంటి వాటి సేకరణ ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ తీసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ-వేస్ట్ ఉత్పత్తులను శాస్త్రీయంగా రీసైకిల్‌కు చొరవ తీసుకోవడం అందరి బాధ్యత అన్నారు.

కార్యక్రమంలో మంత్రి కెటిఆర్, జయేష్ రంజన్, సెల్‌కాన్ సిఎండి వై గురు, ఇడి మురళి రేతినేని

వాటిపై రూ.పది వేల వరకు డిస్కౌంట్ : గురు

పనికిరాని పాత ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులపై రూ.1000 నుంచి రూ.10,000 వరకు డిస్కౌంట్ అందించనున్నామని సెలెక్ట్ సిఎండి గురు తెలిపారు. ఆరోగ్యం, పర్యావరణంపై ఈ-వేస్ట్ ప్రభావానికి వ్యతిరేకంగా తాము బాధ్యాతయుతంగా ఓ అడుగు ముందుకు వేశామన్నారు. ఇందుకోసం తమ 150 స్టోర్లలోనూ ప్రత్యేక బాక్స్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వినియోగదారులు ఆయా ఉత్పత్తులను తమకు అందజేయడం ద్వారా డిస్కౌంట్ ఓచర్లను పొందవచ్చున్నారు.

మొబిలిటీ రంగంలో తెలంగాణ అగ్రగామి

రాష్ట్రంలో పరిశ్రమల కోసం అద్భుతమైన ఎకో సిస్టమ్ ఉందని మంత్రి కెటిఆర్ అన్నారు. మొబిలిటీ రంగంలోనూ రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందన్నారు. హైదరాబాద్‌లోని జిఎంఆర్ ఎరోసిటీలో అమరరాజా బ్యాటరీస్ లిమిటెడ్ నిర్మిస్తున్న అధునాతన ఇంధన పరిశోధన, ఆవిష్కరణ కేంద్రానికి కెటిఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మొబిలిటీ వ్యాలీని ప్రారంభించిందన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల కోసం జహీరాబాద్‌ను ఎంపిక చేశామన్నారు. ప్రపంచ వ్యాక్సిన్ల తయారీ రంగంలో హైదరాబాద్ ఎలా అయితే కీలక పాత్ర పోశిస్తుందో అలాగే.. ఇవి రంగంలోనూ భవిష్యత్తులో రాణించనుందని తెలిపారు. పరిశోధన, డిజైన్, ఇంజినీరింగ్ రంగాల్లో హైదరాబాద్ ముందంజలో ఉందని చెప్పారు. ప్రతిరోజు కొత్తదనం ఉండేలా అమరరాజా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అమరరాజా బ్యాటరీస్ సిఎండి జయదేవ్ గల్లా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విక్రమాదిత్యా గౌరినేని, ఆ కంపెనీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

'కనీసా'నికి చెల్లుచీటి

- అంధకారంలో మిషన్ భగీరథ కార్మికులు
- అతి తక్కువ వేతనాలతో అవస్థలు
- ఆత్మహత్యలకు పాల్పడుతున్న అభాగ్యులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మిషన్ భగీరథ. భారీ తాగునీటి పథకం. భవిష్యత్తు అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.45 వేల కోట్లతో చేపట్టారు. మంచినీటి సమస్య తగ్గడానికి ఉపయోగపడింది. ఇందులో ఆయా అవసరాల కోసం నియమించిన దాదాపు 16 వేల మంది కార్మికుల బతుకు ప్రస్తుతం అగమ్యగోచరంలో ఉంది. వారి భవిష్యత్ అంధకారాన్ని తలపిస్తోంది. అడకత్తెరలో పోకచెక్కలా తయారైంది. ఇటు ప్రభుత్వం, అటు కంపెనీలు పట్టించుకోకపోవడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న దుస్థితి ఏర్పడింది. కనీసం వేతనాలు చెల్లించకుండా ప్రయివేటు కంపెనీలు ఇష్టారాజ్యంగా పనిప్రదేశాల్లో వసతులను కల్పించడంలోనూ నిర్లక్ష్యం వహిస్తున్నాయి. నిరుపేద కార్మికులను నిలువు దోపిడి చేస్తున్నాయి. బకాయిలూ చెల్లించకుండా కార్మికుల పస్తులకు కారణమవుతున్నాయి.

భౌతిక స్వరూపం

మిషన్ భగీరథ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రశంసించింది. ఈ పథకాన్ని అమలుచేయాలంటూ సమగ్ర ప్రాజెక్టు రిపోర్ట్ (డిపిఆర్)ను దేశంలోని అన్ని రాష్ట్రాలకు పంపించింది. ఇందులో భారీగా ఇంజినీర్లు, ఉద్యోగులు, కార్మికులు, సిబ్బంది పనిచేశారు. అలాగే సుమారు 16 వేల మంది కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులు విధులు నిర్వర్తించారు. ప్రాజెక్టు ప్రధాన పనుల నుంచి ఇంట్రా విలేజ్ నెట్‌వర్క్ వరకు వేగంగా పూర్తికావడానికి సహకరించారు. ప్రాజెక్టును పూర్తిచేసి ప్రభుత్వానికి దేశవ్యాప్తంగా మంచిపేరు తెచ్చారు. కానీ, తమకు కావాల్సిన కనీస అవసరాలను నెరవేర్చుకోవడంతో ఇబ్బంది పడుతున్నారు.

అసలు సమస్యేంటి ?

ప్రాజెక్టులో వేలాదిగా పనిచేసిన కార్మికులకు కనీస వేతనాలు అందడం లేదు. ఇచ్చేవి సైతం సమయానుకూలంగా రావడం లేదు. స్వయానా ప్రభుత్వం ఇచ్చిన జిఒలు 11, 60 అమలు కావడం లేదు. జిఒ నెంబరు 107 సైతం పెండింగ్‌లోనే ఉంది. మేఘా, ఎల్‌అండ్‌టి, రాఘవ, ఎన్‌సిసి, జీవికె, కెఎల్‌పిఆర్, హెచ్‌పి తదితర కంపెనీలు మిషన్ భగీరథ పనులు దక్కించుకున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా

కార్మికులందరికీ ఒకేరకమైన వేతనాలు ఇవ్వాల్సి ఉంది. అయితే ఒక్కో కంపెనీలో ఒక్కోరకంగా వేతనాలు ఇస్తున్నాయి. ఒక్క ఎల్‌అండ్‌టిలోనే నెలకు రూ.12 వేల వేతనం ఇస్తున్నారు. అది కూడా ఒక్క ఖమ్మంలో మాత్రమే. చట్టబద్ధహక్కులేవి అమల్లో లేవు. పిఎఫ్, ఇఎస్ఐ, బోనస్, వారాంతపు సెలవులు అసలే లేవు. ఎనిమిది గంటల పని విధానం ప్రశ్నార్థకమైంది. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానంలో ఆయా కంపెనీలు తీసుకుంటే తమకేమీ సంబంధమని మిషన్ భగీరథ అధికారులు చెబుతున్నారు. పంపు అపరేటర్లు, లైన్‌మెన్లు, ఫిట్లర్లు, ఎలక్ట్రిషియన్లు తదితర కేటగిరీల్లో వీరు పనిచేస్తున్నారు. బాండ్ పేపర్ రాయించుకుని బానిసల్లా పనిచేయించుకుంటున్నారు. పెరిగే ధరలు, ఇచ్చే జీతాలకు పొంతనే ఉండటం లేదు. కొన్ని కంపెనీలు ఐదు నుంచి ఏడు నెలలు బకాయిలు చెల్లించాల్సి ఉంది. పస్తులుండలేక, పిల్లలను చదివించుకోలేక నల్లగొండ జిల్లాకు చెందిన పుష్పలత 17 పేజీల నోట్ రాసి ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సంగతి అందరికీ తెలిసిందే. ఏడాది క్రితమే ఆమె భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో వారి పిల్లలిద్దరూ అనాథలయ్యారు. అలాగే సూర్యాపేటలోనూ మరో కార్మికుడు అసువులు బాశాడు.

2018లో..

ప్రతిరోజూ కార్మికులు 40 నుంచి 50 కిలోమీటర్ల పాటు టూవీలర్ల మీద తిరగాల్సి ఉంటుంది. పెట్రోల్ అలవెన్స్ సైతం పక్కన పెట్టేశారు. భద్రతా ప్రమాణాలను కంపెనీలు గాలికొదిలేశాయి. రాత్రిపూట కూడా పనిచేయాల్సి వస్తోంది. ప్రమాదాలు జరుగుతున్నాయి. కాళ్లు, చేతులు విరిగి వికలాంగులవుతున్నారు. ఇటు కంపెనీలు, అటు ప్రభుత్వం దాటవేత ధోరణితో వ్యవహరిస్తున్నాయి. 2018లో వీరిని నియమించినా, ఇప్పటికీ కనీస వేతనాలు అందడం లేదు. పనిచేసే ప్రదేశాల్లో సౌకర్యాలు అంతంతే. ప్రభుత్వం బిల్లులు చెల్లించడంలో చేస్తున్న జాప్యం మూలంగా వేతనాలు చెల్లించలేకపోతున్నామని కాంట్రాక్టు కంపెనీలు చెబుతుండటం గమనార్హం. ప్రభుత్వం నుంచి దాదాపు రూ. రెండు వేల కోట్లు బకాయిలు రావాల్సి ఉందని అంటున్నారు.

ఏంచేయాలి ?

కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రభుత్వం చొరవ చేయాల్సి ఉంటుంది. నేరుగా ప్రభుత్వమే కార్మికులకు వేతనాలు ఇవ్వాలనే డిమాండ్ వస్తోంది. కనీస వేతనం జిఒ 60ని అమలుచేయాలి. అన్‌స్కిల్డ్ వర్కర్లకు రూ. 15,600, సెమీ స్కిల్డ్ వర్కర్లకు రూ.19000, స్కిల్డ్ వర్కర్లకు రూ.22,600 ఇవ్వాలి. కనీస వేతనమైన రూ.18,400ల్లో ఇప్పుడు కంపెనీలు సగం సైతం చెల్లించడం లేదు. దీంతో వారి జీవనం ఒక అడుగు ముందుకు, రెండడుగులు వెనక్కిలా ఉంది.

కనీస వేతనాలు అమలు చేయాలి

తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వంగూరి రాములు మాట్లాడుతూ భగీరథ కార్మికులను కనీసం వేతనాలు అమలుచేయడంలేదన్నారు. ఇప్పటివరకు మూడుసార్లు ఆందోళన చేశామని, కంపెనీలతో మాట్లాడుకోవాలని ప్రభుత్వం చెబుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే నేరుగా కార్మికులకు వేతనాలు ఇవ్వాలన్నారు. ఇప్పుడు విఆర్‌ఎలను భగీరథలోకి తెచ్చారన్నారు. కానీ, ఇక్కడున్న కార్మికులను మాత్రం పర్మినెంట్ చేయకపోవడం అన్యాయమని అన్నారు.

సిపిఎం కార్యాలయాలు కష్టజీవుల పోరాట కేంద్రాలు

- కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సిపిఎం కార్యాలయాలు కష్టజీవులు, పేదల సమస్యల పరిష్కారానికి పోరాట కేంద్రాలుగా నిలబడాలని, ప్రజా పోరాటాల నిర్మాణం చేయాలని కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లాలోని కురవి మండల కేంద్రంలో సిపిఎం కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మల్లేడి కోటయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో నాగయ్య మాట్లాడారు. కమ్యూనిస్టు కార్యాలయాలు పేదలకు అండగా ఉంటాయని, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాల రూపకల్పనకు వేదికలవుతాయని చెప్పారు. రాబోయే కాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు మరిన్ని పోరాటాలు నిర్వహించాలని అన్నారు.

సిపిఎం కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నాగయ్య

దేశంలో బిజెపి మతోన్మాదాన్ని, పాసిజాన్ని అమలు చేస్తూ మత విద్వేషాలు రెచ్చగొడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను విభజించి పాలిస్తూ విద్వేషాలను రగిలిస్తోందన్నారు. ప్రజావ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తే కమ్యూనిస్టులు, మేధావులు.. ఇతర ప్రజాగళాలను దేశద్రోహులుగా చిత్రీకరించి జైళ్లల్లో పెడుతోందని, ఇందుకు రాజ్యాంగ సంస్థలైన సిబిఐ, ఇడిలను ఉపయోగిస్తోందని విమర్శించారు. బిజెపి మతోన్మాద, ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలందరూ ఐక్యంగా పోరాడాలని సూచించారు. మణిపూర్‌లో ఒక తెగను మరో తెగపైకి ఉసిగొల్పి దాడులు నిర్వహించడంలో ప్రభుత్వం పాత్ర స్పష్టంగా తేలిందని అన్నారు. మెయితీ వర్గం దాడుల్లో 150 మంది కాల్చివేయబడ్డారని, వేలాదిమంది నిరాశ్రయులయ్యారని, అనేక మంది మహిళలపై లైంగిక దాడులు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపిని ఓడించి లౌకిక పక్షాలను ఐక్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో బిజెపిని ఓడించే పాత్రలో బిఆర్‌ఎస్ కలిసి రావాలన్నారు. డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వామపక్ష పార్టీల నాయకులపై అక్రమ కేసులు పెట్టడం.. దాడులు దౌర్జన్యాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే ఉమ్మడి జిల్లాలో పేదలకు ఇండ్ల స్థలాలు వచ్చాయని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలిచ్చి వారిని ఆదుకోవాలని కోరారు. ఇంటి స్థలం ఉన్న పేదలకు మూడు లక్షల కాకుండా ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు సీనియర్ నాయకులు జి.రాములు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి ప్రదర్శనగా బయలుదేరి ఓం ఫంక్షన్ హాల్ వద్ద సభ నిర్వహించారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల రాజు, శెట్టి వెంకన్న, గునగంటి రాజన్న, ఆల్వాల వీరయ్య, కందునూరి శ్రీనివాస్, ఆంగోత్ వెంకన్న, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు నల్లపు సుధాకర్ పిట్టల వెంకన్న, ఎస్.కె మన్సూర్, ఎస్డి కాజా, జక్కుల మల్లయ్య, మాలోత్ కిషన్, కట్ల కృష్ణయ్య, గంధసిరి జ్యోతిబాసు పాల్గొన్నారు.